బాలానగర్‌లో చిన్నారులకు చుక్కలమందు వేస్తున్న సిబ్బంది

రాజాపూర్ : కుచ్చర్‌కల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

జడ్చర్లటౌన్ : బస్టాండ్‌లో పిల్లలకు చుక్కల మందు వేస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్‌టౌన్ : చుక్కల మందు వేస్తున్న మున్సిపల్ చైర్మన్

నిండు ప్రాణానికి రెండు చుక్కలు

మహబూబ్‌నగర్‌మె ట్టుగడ్డ : చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న రాష్ట్ర అధికారి

నారాయణపేటరూరల్, మార్చి 3 : పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది. పట్టణంలోని పలు పల్స్‌పోలియో కేంద్రాలను డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి పరిశీలించి, చిన్నారులకు పో లియో చుక్కలు వేశారు. జాజాపూర్‌తోపాటు పలుగ్రామాల్లోని పోలియో కార్యక్రమాన్ని జె డ్పీ సీఈవో శైలజ పరిశీలించారు. పేట బాలిక ల ఉన్నత పాఠశాలలో ఇండియన్ మెడికల్ అ సోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, కోశాధికారి డాక్టర్ గీత పోలియో చుక్కలు వేశా రు. కార్యక్రమంలో డాక్టర్లు బాలాజీరావు, కా ర్తీక్, గగన్, అక్షిత, దీపిక, ప్రియాంక ఉన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ/మహబూబ్‌న గర్‌టౌన్, మార్చి 3: ఉమ్మడి జిల్లాలో పోలి యో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య ఆ రోగ్యశాఖ రాష్ట్ర పరిశీలకులు రామాంజనేయు లు, నర్సింహారెడ్డి పరిశీలించారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వ హిస్తున్నారని తెలిపారు. ఇటుక బట్టీలు, నిర్మా ణ ప్రాంతాలు, వలస ప్రాంతాలు, సంచార జాతుల నివాసాల్లో ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని, అన్ని ఏరియాలను క్షుణ్ణంగా పరిశీ లించి ఐదేండ్లలోపు ఏ ఒక్క చిన్నారిని వదిలి పెట్టకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఐదేండ్లలోపు పిల్లలందరికీ పోలి యో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మ న్ ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం 21వ వా ర్డులో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారం భించారు. అదేవిధంగా 7వ వార్డులో బీఆర్ఎ స్ కౌన్సిలర్ రవికిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఆ ల్‌ఫ్రెజ్ అధ్యక్షుడు జహంగీర్‌బాబా సద్దలగుం డులో కార్యక్రమంలో పాల్గొని పిల్లల తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృ ష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శంకర్, అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీధర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ నాగరాజు, వైద్య అధి కారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, మార్చి 3 : ఐదేండ్లలోపు బాల బాలికలకు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీడీవో శరత్‌చంద్రబాబు అన్నారు. ఆదివా రం మండలంలోని పెద్దాయపల్లిలో కార్యక్ర మాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు కమల, జరీనాబేగం, గాయత్రి ఉన్నారు.

కౌకుంట్ల, సీసీకుంట మండలాల్లో

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 3 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని అ న్ని గ్రామాల్లో ఆదివారం వైద్యారోగ్య శాఖ ఆ దేశాల మేరకు ఐదేండ్లలోపు శిశువులకు పోలి యో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రాధిక, రఘువరన్, సిబ్బంది రాజన్న, పరంజ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు ఉన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, మార్చి 3 : ఐదేండ్లలోపు పిల్లలం దరికీ పల్స్‌పోలియో చుక్కల మందు వేయిం చాలని మండల వైద్యాధికారి ప్రగతి అన్నారు. ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో ప ల్స్‌పోలియో కార్యక్రమం చేపట్టారు. కార్యక్ర మంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గండీడ్ మండలంలో..

గండీడ్, మార్చి 3 : రెండు రోజులుగా గ్రా మాల్లో పోలియో చుక్కలపై అవగాహన కల్పిం చిన అధికారులు ఆదివారం అన్ని గ్రామాల్లో చిన్నారులకు చుక్కల మందు పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో ప్రత్యే కాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అం గన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, మార్చి 3 : మండలంలోని పలు గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్ర మం విజయవంతంగా కొనసాగింది. గాధిర్యా ల్, మొకర్లబాద్, నంచర్ల, దేశాయిపల్లి, వెంక ట్‌రెడ్డిపల్లి, కంచన్‌పల్లి, ధర్మాపూర్, శేక్‌పల్లి, మంగపేట్, చౌదర్‌పల్లి, అన్నారెడ్డిపల్లి, చిన్నా యిపల్లి, కొలిమిక్కుతండా తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ప్రత్యేక కేం ద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కల మందు వేశారు. మహ్మదాబాద్‌లో బస్టాండ్ సమీపంలో మాజీ పీఏసీసీఎస్ చైర్మన్లు శ్రీని వాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, మార్చి 3 : మండలవ్యాప్తంగా ఐదేండ్లలోపు పిల్లలందరికీ ఆదివారం పోలి యో చుక్కలు వేశారు. ఆయా గ్రామాల్లో ప్ర జాప్రతినిధులు, అధికారులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊట్కూర్ పీహెచ్‌సీ పరిధిలో 14, పులిమామి డి పీహెచ్‌సీ పరిధిలో 17 పోలియో కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు పీహెచ్‌సీ వైద్యులు భ వాని, డాక్టర్ సాయిరాం తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

నర్వలో..

నర్వ, మార్చి 3 : పోలియో రహిత సమా జానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్వ పీ హెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కేశవ్ అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో చి న్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్య క్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగ న్‌వాడీ పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, మార్చి 3 : అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్లలోపు చిన్నారుల నిండు జీవితా నికి రెండు పోలియో చుక్కలు చాలని రాష్ట్ర పో లియో చుక్కల పరిశీలకుడు డాక్టర్ వినయ్‌సిం గ్ అన్నారు. మరికల్‌లోని బస్టాండ్ వద్ద చుక్క లమందు పంపిణీని పరిశీలించారు. మరికల్ తోపాటు ఇబ్రహీంపట్నంలోని కేంద్రాల్లో ఎం పీటీసీ గోపాల్ చిన్నారులకు పోలియో చుక్క లు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాఘవేం దర్‌రెడ్డి, సిబ్బంది అరవింద్, బస్వరాజ్, అంగ న్‌వాడీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మార్చి 3: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం చేపట్టిన పల్స్‌పో లియో కార్యక్రమంలో 8677 మంది చిన్నా రులకు చుక్కల మందు వేసినట్లు మండల వై ద్యాధికారి డాక్టర్ నరేశ్‌చంద్ర తెలిపారు. మొ త్తం 51 బూత్‌లు ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు తెలిపారు. తొలిరోజే 98శాతం మందికి పోలియా చుక్కలు వేసిన ట్లు తెలిపారు. రుద్రారంలోని పల్స్‌పోలియో కేంద్రాన్ని రాష్ట్ర వైద్య బృందం పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీని వాస్, కళమ్మ, శరబలింగం పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, మార్చి 3 : మండల కేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో చిన్నారులకు డాక్టర్ నాగ జ్యోతి పోలియో చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, మార్చి 3 : ఐదేండ్లలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని డా క్టర్ మాధుసూదన్‌రావు అన్నారు. ఆదివారం

నారాయణపేటరూరల్ : పేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి

మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు తెలిపా రు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్‌రావు, ప్రియంక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, మార్చి 3 : పోలియో రహిత స మాజాన్ని నిర్మించేందుకు రెండు పోలియో చు క్కలతో అంతమవుతుందని పల్స్‌పోలియో జి ల్లా పర్యవేక్షకుడు భాస్కర్ నాయక్ సూచించా రు. ఆదివారం దేవరకద్ర మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పల్స్‌పోలియో కార్య క్రమాన్ని ప్రారంభించారు. సోమ, మంగళవా రం అంగన్‌వాడీ, ఆశ కార్యకార్తలు ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయ డం జరుగుతుందన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మార్చి 3 : మండల వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో దాదాపు 96శాతం పూర్తయ్యినట్లు మండల వైద్యాధికారి అబ్దుల్ రబ్బు తెలిపారు. ఆదివా రం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5,363మంది పిల్లలకు గానూ 5154మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని ప్రొ గ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యాకిరణ్మయి, ఎంపీ పీ కదిరె శేఖర్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీడీవో ప్రభాకర్ పరిశీలించారు.

పోలియో చుక్కల పంపిణీ

మూసాపేట(అడ్డాకుల), మార్చి 3 : అడ్డా కుల, మూసాపేట మండల కేంద్రాలపాటు ఆ యా గ్రామాల్లో ఆదివారం పోలియో చుక్కల పంపిణీ చేపట్టారు. అడ్డాకుల, జానంపేట ప్రా థమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రతి గ్రా మంలో ప్రత్యేక పోలియో చుక్కల పంపిణీ కేం ద్రాలను ఏర్పాటు చేసి ఐదేండ్ల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

దేవునిగుట్టతండాలో..

జడ్చర్ల, మార్చి 3 : జడ్చర్ల మండలంలోని దేవునిగుట్టతండాలో ఆదివారం మాజీ సర్పం చ్ రాములునాయక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యాదమ్మ, జ్యోతి ఉన్నారు. కార్యక్రమంలో వైద్య బృం దం సభ్యులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జడ్చర్లటౌన్‌లో ..

జడ్చర్లటౌన్, మార్చి 3 : పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు రామాంజనే యులు, నర్సింహారెడ్డితోపాటు డిప్యూటీ డీఎం హెచ్‌వో శ్రీధర్‌రెడ్డి కావేరమ్మపేట, ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు హైరిస్క్ ప్రాంతాల్లో సంద ర్శించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో అర్బన్‌హెల్త్ సెంటర్ డాక్టర్ శివకాంత్, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సూప ర్‌వైజర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

మక్తల్, కృష్ణ, మిడ్జిల్ మండలాల్లో..

మక్తల్‌టౌన్/కృష్ణ/మిడ్జిల్, మార్చి 3 : చి న్నారుల పోలియో చుక్కలు వేయించాలని నా రాయణపేట డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యల క్ష్మి అన్నారు. ఆదివారం కర్ని పీహెచ్‌సీ డాక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో మక్తల్ బస్టాండ్‌లో ఏ ర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్య క్రమానికి ఆమె హాజరై చిన్నారులకు చుక్కల మందు వేశారు. అలాగే కృష్ణ మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా మిడ్జిల్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో చిన్నారు లకు పోలియో చుక్కలను పంపిణీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

ధన్వాడలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ నాగజ్యోతి

మరికల్‌లో పోలియో చుక్కల పంపిణీని పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు వినయ్‌సింగ్

నర్వ : ఇటుక బట్టీల వద్ద చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న డాక్టర్ కేశవ్

దేవరకద్ర : పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా పల్స్‌పోలియో పర్యవేక్షకుడు భాస్కర్ నాయక్

అవినీతి జరిగితే నిరూపించాలి

- ఉదండాపూర్ రిజర్వాయర్‌పై తప్పుడు ఆరోపణలు
- నిర్వాసితులకు ఎకరాకు రూ. 15 లక్షలు ఇవ్వాలి
- ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ హామీని నిలబెట్టుకోవాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య సవాల్

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్లటౌన్, మార్చి 3: పాలమూరు, రం గారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఉదం డాపూర్ ప్రాజెక్టు పనుల్లో జరిగిన అవినీతి ఏ మిటో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిరూపించాలని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య డిమాండ్ చేశా రు. జడ్చర్లలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ల క్ష్మారెడ్డి స్వగృహంలో ఆదివారం ఆయన మీ డియా సమావేశంలో మాట్లాడారు. పాల మూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కర్వె న, ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల్లో కమీ షన్ల కోసం ఆంధ్రా కాంట్రాక్టర్లకు కట్టబెట్టార ని, ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల్లో మా జీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి టెండర్ల రేటు పెంచి తిన్నారని చేసిన ఆరోపణల్లో వాస్తవంలేదన్నా రు. టెండర్ల రేటు పెంచడం ఎమ్మెల్యేస్థాయి లో ఉండదన్న విషయాన్ని అనిరుధ్‌రెడ్డి తెలు సుకోవాలన్నారు. రిజర్వాయర్ పనులు చేప డుతున్న రాఘవా కన్ స్ట్రక్షన్ కంపెనీ ఏ పార్టీ నాయకునికి చెందినదో తెలుసుకోవాలన్నా రు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఎకరాకు రూ.15 లక్షలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రూ.30లక్షలు ఇస్తామని ఎన్నికల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఇచ్చిన హామీని మొదటగా ని రూపించుకోవాలన్నారు. మేడిగడ్డకు 200 మందితో వెళ్లిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మొగోడైతే ఉదండాపూర్ ప్రాజెక్టు వద్దకు కూ డా తీసుకురావాలని అసభ్యపదజాలంతో ఎ మ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడటం సరైన పద్ధ తికాదని, ఎమ్మెల్యే స్థాయిలో అర్థంలేని మా టలు మాట్లాడటం సరికాదన్నారు. బాలాన గర్-గంగాపూర్ రోడ్డు విస్తరణపై కొత్తగా జీ. వో తెచ్చినట్లు చెప్పిన ఎమ్మెల్యే నేటి వరకు కొ త్త జీవో కాపీని ఎందుకు చూపడంలేదని ప్ర శ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు చేయడం చేతగాక, ప్రజలను తప్పుదోవప ట్టించేందుకు అర్థంలేని మాటలతో కాలయా పన చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమం లో బాదేపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు సుద ర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘు పతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళి, కౌన్సిలర్ సతీశ్, ఇంతియాజ్, నాగి రెడ్డి, వీరేశ్, కొండల్, నర్సింహులు ఉన్నారు.

ఎద్దుల బండ్లను ఢీకొన్న డీసీఎం

మూసాపేట, మార్చి 3 : మూసాపేట జా తీయ రహదారిపై మూడు ఎద్దుల బండ్లను డీసీఎం ఢీ కొట్టిన ఘటన చోటుచేసుకున్నది. స్థానికులు కథనం మేరకు మండలంలోని తుంకినీపూర్ గ్రామానికి చెందిన గడ్డమీది రా ములు, ముమ్మాళ్ల ఆంజనేయులు, మహేశ్ తెల్లవారుజామున గ్రామం నుంచి ఇసుక తీసుకురావాడానికి ఎద్దుల బండ్లతో బయలు దేరారు. మార్గ మధ్యలో మూసాపేట జాతీ య రహదారి పోలీస్‌స్టేషన్ సమీపానికి రాగా నే హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న డీసీఎం ఎద్దుల బండ్లను ఢీ కొట్టాడు. దీంతో మూడు ఎద్దులకు తీవ్ర గాయాలయ్యాయి. రైతులు వ్యవసాయ పనుల కోసం ఒక్కో ఎద్దును రూ.75వేలు వేచ్చించి తీసుకోచ్చిన ట్లు పేర్కొన్నారు. కాగ వ్యవసాయ పనులు లే కపోవడంతో ఇసుక కోసం వెళ్తున్నట్లు రైతులు తెలిపారు. మూడు ఎద్దులకు కలిపి మొత్తం రూ.2.25లక్షలు విలువ ఉన్నట్లు తెలిపారు. రైతులకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేస్తాం

- ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తాం
- బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు పొన్నం, జూపల్లి

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 3: ఎన్ని కల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అ మలుచేస్తామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ని ఏఎస్ఎన్ గార్డెన్‌లో ఆదివారం గౌడ సం ఘం ఆత్మీయ సమ్మేళనానికి మంత్రులు ము ఖ్య అతిథులుగా హాజరయ్యరు. ఈ సందర్భం గా గౌడ కులస్తులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో గౌడ కులస్తుల పాత్ర ప్రధానమై దని, వారి కులవృత్తిని అన్ని విధాలుగా ఆదు కునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స ర్వాయి పాపన్న స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుం టామని, త్వరలోనే హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టా క తొంబై రోజుల్లో ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ కిం ద రూ.10లక్షలు, ఉచిత విద్యుత్, ఐదు వంద లకే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను ప్రజల

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు

కు అందిస్తున్నామని పేర్కొన్నారు. 15రోజు ల్లో రైతుబంధు డబ్బులు అకౌంట్‌లో వేస్తామ న్నారు. ఈనెల 11న ఖమ్మం జిల్లాలోని భద్రా చలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుడతామన్నారు. గురుకుల పాఠశాలలో మౌ లిక వసతులతో పాటు సొంత భవనాల నిర్మా ణానికి కృషి చేస్తామని, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి..

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎమ్మె ల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి డి మాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లి గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేద న్నారు. బీజేపీ నాయకులు నోరు విప్పితే సంస్కారం, క్రమశిక్షణ గురించి మాట్లాడుతా రని, మరి ఆమెను అగౌరవంగా మాట్లాడితే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో చెప్పాల న్నారు. వ్యాఖ్యల పట్ల క్షమాపణ చెప్పకపోతే బండి సంజయ్‌ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచంద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమి షన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, శివసేనారెడ్డి, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, యుగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపూర్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థుల

మూసాపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, అధ్యాపకులు

మూసాపేట, మార్చి 3 : విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని పూర్వవిద్యార్థులు సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 - 93 సంవత్సరంలో 10వ తరగతి చదువుకు న్న పూర్వ విద్యార్థులంతా 32 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆ పాఠశాలలోనే ఒకే వేది కపై కలుసుకొని అపూర్వ సమ్మేళనం నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా వారికి నాడు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వపు అధ్యాపకు లను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీ సు కున్నారు. నాటి జ్ఞాపకాలను నేమరు వేసు కొని ఆనందంగా గడిపారు. అదేవిధంగా సా మూహిక భోజనాలు చేసి, పాఠశాల అభివృ ద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, మార్చి 3: మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 2-03 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యా చ్ విద్యార్థులు 20ఏండ్ల తర్వాత ఆదివారం జేకే ఫంక్షన్ ప్యాలెస్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పల కరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి న గురువులను సన్మానించారు. కార్యక్రమం లో రమణ, ప్రశాంత్, శివ, లింగం, అషు, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజాదీవెన సభకు ఏర్పాట్ల పరిశీలన

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 3 : జి ల్లాకేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మై దానంలో ఈనెల 6న నిర్వహించనున్న ప్ర జాదీవెన సభ ఏర్పాట్లను ఆదివారం ఎమ్మె ల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పరి శీలించారు. ఆయనతోపాటు డీసీసీ అధ్యక్షు డు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచం ద్‌రెడ్డి ఉన్నారు.

ఇంటర్ స్పాట్ వాల్యువేషన్ ప్రారంభం

పాలమూరు, మార్చి 3: జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కళాశా లలో ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంక న కేంద్రం ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ ఆదివా రం ప్రకటనలో తెలిపారు. ఈ మూల్యాంక నంలో వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న అధ్యా పకులు పాల్గొననున్నారని అన్నారు. ఇంట ర్ బోర్డు ఆదేశాల మేరకు క్యాంప్‌లో కోడిం గ్, పార్సిల్, వ్యాల్యువేషన్ తదితర కీలక అ ధికారులు పనులు ప్రారంభించారని తెలి పారు. 4లక్షలకు పైగా సమాధాన పత్రాల మదింపు చేయనున్నట్లు తెలిపారు. 4వ తే దీ సోమవారం నుంచి సంస్కృత సబ్జెక్టు వ్యాల్యువేషన్ ప్రారంభంకానుందని, అం దుకు సంబంధిత అధ్యాపకులు ఇంటర్ ప రీక్షల వేళల అనంతరం 12గంటల తర్వాత మూల్యాంకనం చేయాలని సూచించారు. బోర్డు ఆదేశాలను పాటించాలని, సంబంధి త కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంటనే అధ్యాప కులను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 3: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొ త్వాల్‌ను ఆదివారం ఆయన నివాసంలో ఆ ల్‌మేవా ప్రతినిధులు కలిసి సన్మానించారు. మైనార్టీ యువతకు స్వయం ఉపాధి రుణా లు అందేలా చూడాలని కోరారు. కార్యక్ర మంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్‌పాషక్ హుస్సే న్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇష్రత్‌అలీ, మహ్మద్‌అయ్యూబ్, రాష్ట్ర ప్రతినిధులు రషీ ద్, వాహిద్‌షా, యూసుఫ్‌బిన్‌నాసర్ తది తరులు పాల్గొన్నారు.

'సీఎం రిలీఫ్ ఫండ్' వరం

రాజాపూర్, మార్చి 3: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాటిదని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నా రు. ఆదివారం ఖానాపూర్ గ్రామానికి చెం దిన రత్నబాయి కొంతకాలంగా అనారో గ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొం దుతోంది. ఆమె వైద్య ఖర్చుల కోసం రూ.1.50లక్షల ఎల్‌వోసీని ఆమె కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మహ్మదాబాద్/ధన్వాడ, మార్చి 3: మ హ్మదాబాద్ మండల కేంద్రంలో గాంధీ వి గ్రహం నుంచి పోస్టాఫీస్ వరకు సీసీ రో డ్డు నిర్మాణ పనులను ఆదివారం పీఏస